షైలీ

పి. అప్పల నరసింహంగారు బి; ఎ.

షైలీ ఉన్నతపర్వతపంక్తులనుండి జారు జలప్రపాతమును తదేకదృష్టితో గాంచుచుండెను. వేగోద్రేకమో కలకలరవముతో ప్రవాహాకెరటములు రాతిగుట్టలను ముద్దుపెట్టుకొనుచుండెను. అది రమ్యమగు యేకాంతస్థలము. ఆ మనోహరదృశ్యముల గాంచుచు షైలీ నిలువబడిపోయినది. ఇంతలో నెవరో వెనుకనుండివచ్చి కనులుమూసిరి. చకితయై షైలీ 'యెవరు' అన్నది. కాని జవాబులేదు. తన రెండు చేతులతో నా రెండు చేతులను తాకినదేగాని గుర్తెరుగలేకపోయినది.

'నన్ను విడువుడు'

'లేనిచో'

'గట్టిగా కేకిడి నిన్ను పట్టింతును'

'నీ మృదుస్వరమాకట్టే దూరము వినబడదులే' అని పక్కన యా యాగంతకుడు పల్కెను.

మెల్లగా చేతులువీడినవి. 'మనోహరా' యని షైలీ నివ్వెఱపడినది. అంత వారిట్లు సంభాషించిరి.

'మనోహరా, నా జాడెట్లు కనుగొంటివి?'

'ప్రాతఃకాలమునుండి నీకై వెదకుచున్నాను, నీవు చాల నిర్దయురాలవు'

'కొండపై కెక్కుదమా?'

'పద'

మనోహరుడు షైలీ మృదుహస్తముల బట్టికొని పైకి జనుచుండెను. మంచుకొండనుండి షైలీ పాదములప్పుడప్పుడు జారుచుండెను.

'షైలీ, ఇక మన యింటికేగుదమా?'

'వలదు. ఈ చల్లగాలి కెట కొంతతడవు విహరింతము.'

కొండపై అన్నపూర్ణ దేవాలయ ముండెను. యిద్దఱును దేవాలయమువైపు పోవుచుండిరి. గుడికి నలువైపులను పూలవనముండెను.

'షైలీ, ఎవరు ముందుగ గుడికేరుదురో, పందెము' మనోహరుడు ముందుపోయి గుడిచేరెను. షైలీకై నిరీక్షించుచుండెను. ఎన్నియోగంటలు గడచినవి. కాని షైలీ రాలేదు. వనమంతయు షైలీకై మనోహరుడు గాలించి వెదకెను. 'కాలుజారి క్రిందపడిపోలేదు గదా. అట్లే జరిగిన.........!' మనోహరుని నేత్రములనుండి యశ్రువులు జలజల రాలెను. అన్నపూర్ణవిగ్రహము తన్నుజూచి నవ్వుచున్నట్లు మనోహరునకు కన్పట్టెను. అంత మనోహరుడు 'దేవీ! ఇదియేనా, నీవాత్సల్యము! మేమిరువురము నిన్ను పూజించుటకై కదా వచ్చితిమి. మమ్ముల వేలుకేసి నవ్వుచుంటివా?' యింకనూ ప్రతిమ నవ్వుచునే యుండెను.

క్రోధితుడై ప్రతిమను ఖండించుటకు ముందుకు పోగెను. ఇంతలో యెచటనుండియో షైలీ వచ్చి కన్నుల యెదుట పడెను.

షైలీ చిరునవ్వులో మనోహరుని క్రోధశోకములు లీనమైపోయినవి. మనోహరుడు

'షైలీ, యెచటకుపోయితివి?'

'ఈ ద్యానవనమున పూలనేఱుచుంటిని'

ఇరువురు యింటివైపు మరలిరి.

'షైలీ, రామాయణ మెన్నడైన చదివియుంటివా?'

'ఎన్నోమారులు'

'కథ యేమైన జ్ఞాపకమున్నదా?'

'బాగుగా'

'సరియేకాని నీచేతిపూలమాలచే నెవరి కంఠము నలంకరింప జూచుచున్నావు?'

షైలీ కన్నులించుక మూతపడినవి. తన పొరపాటు గ్రహించినది.

౨

సేనుగారు సంపన్నగృహస్థుడు. గవర్నమెంటుద్యోగి. టెన్నిస ఆటలో ప్రవీణుడు! గవర్న

మెంటువారు వీరి యోగ్యతగాంచి వీరికి సర్ బిరుద మొసంగిరి. లక్ష్మీసరస్వతులు ఆ మహాశయునింట నైకమత్యమున వసించుచుండిరి. వీరి కుమార్తెయే లైలీ. లైలీ సేనుగారి యేకపుత్రిక. ఆమెయెడ గారాబము మెండు. ఆమె మగపిల్లలబడిలో చదువుకొనుచుండెను. సంఘాచారములను వ్యర్థ ఆడంబరములుగా తలచుచుండెడిది. ఆమె ఉన్నత విద్యకై లండను నగరమునకు వెళ్లినది. ఆ సంవత్సరమే మనోహరుడు పి.హెచ్.డి. పరీక్ష నిచ్చి వచ్చెను. పర్వతప్రదేశమున వారు కలిసికొని పదేండ్లయినది. కాని వారద్దానిని మరువలేదు. సేనుగారు వారి ప్రేమనుగాంచి కన్నులపండువుచేసికొనుచుండిరి.

3

లైలీ లండనుబోయి మూడేండ్లయినది. అకస్మాత్తుగా ఒకదినమున గదిలో నొకలేఖ గాంచినది. అది విప్పిజూడ నందిట్లున్నది.

"ప్రియమైన లైలీ,

హిందూ-ముసల్మానుల కలహములలో పాల్గొని కండ్లు పోగొట్టుకొంటిని. డాక్టరులు కొన్నిమాసములు చికిత్సచేసినపిమ్మట కండ్లు వచ్చుట వ్యర్థమని చెప్పినారు.

లైలీ, నీయాశలు నిరాశలైనవి. ఇక నీదురదృష్టవంతుని రూపము నీ హృదయఫలకమునుండి చెఱిపివేయుము. ఆహా! భగవానుడు నా సుఖనిద్రకు భంగము కలిగించినాడు. నే నిపుడు నిర్జనప్రపంచమందు నిల్చియున్నాను. లైలీ......ప్రియలైలీ, నీవు నాదానవయ్యు నాదానవు కాలేకపోతివి. నా ప్రేమ పూర్తియయినది. నీవు న న్నే ప్రేమబంధములచే గట్టివైచితివో వాటిని నీకొరకు తెంపివేయుచున్నాను. విచార మించుకేనిలేక వెంటనే వేఱొకని ప్రేమింతువని నమ్ముచున్నాను.

నిజముగా నీ వదృష్టవంతురాలవే. వివాహమైన తర్వాత నిట్టి దుస్థితి సంభవించిన.........లైలీ ఏమి చెప్పుదును. నన్ను మఱచిపో. నన్ను నీ మనఃఫలకమునుండి తొలగింపుము. కాని నేనట్లు సేయజాలను. ఏలనన, దృష్టిద్వారము మూయబడుటవలన పూర్వమే నీ మోహనమూర్తి హృదయమందిరమున స్థాపించితిని. దాని నావలకు బోనిచ్చుటకు మార్గములేదు.

అంధుడు
మనోహరుడు."

లైలీ లేఖను పూర్తిచేసి నిశ్చేష్టురాలయ్యెను. విచారముపట్టలేక 'ఆహా, మనోహరా, నా హృదయస్వామీ, నా సుఖస్థానమా! ఆహా! ఏవస్తువు నే ప్రాణముకన్న నెక్కుడుగా ప్రేమించుచుంటినో దానిని బోగొట్టుకొంటిని. ఇక నాజీవనము వృథా గదా. ఈశ్వరా!' అని విలపింపసాగెను.

4

మఱుచటిదినమున మనోహరుని వార్త సేను దంపతులకు దెలిసెను. నాలుగైదు మాసములు గడచెను. కాని మనోహరు డెవ్వరికి కాన్పించుటలేదు. ఇందేదియో మోసమున్నదని సేనుగారు తలచిరి.

'ఇపుడు నీవు మనోహరుని వివాహమాడుట నాకసమ్మతము. వానిపైనున్న ప్రేమను తొలగించుకొను'మని యొకలేఖ కుమార్తెపేర వ్రాసిరి.

లైలీ లేఖ నందికొన్నది, చదివిన కొలదీ యొడలు కంపించెను. 'ఆహా, మమతాహీనకుక్కహృదయజననీ, ఇంత నిర్దయా! ఇంత స్వార్థమా, నీ వెప్పుడునూ నిజమైన ప్రేమపాశము చదివియుండలేదా? దాని త్యాగము, మహత్వము తెలిసికొనలేదా? మనోహరుని వివాహమాడుటే నా నిశ్చయము. నా ప్రతిజ్ఞ నెఱవేర్చుకొనుటకు నా కింకనూ శక్తి కలదు. ఈ ప్రపంచముతో నాకేమియూ పనిలేదు. నా ధర్మమును నేను విడునను. అంధుడయిన మాత్రాన మనోహరుడు నా ప్రేమరాజ్యమునుండ నర్హుడా? జననీ, క్షమించుము. నేను నీ యనుచితాజ్ఞను పాలింపజాలను. నేను నా ప్రియునికొరకు జీవములు సహితము అర్పింప'.........846లపించుతరి,

"ఎవరికోరకు మిస్ షైలీ' అని వినవచ్చెను.

షైలీ వెనుకకు తిరిగినది. ఎదుట తన సహాధ్యాయిని మేరీ. 'హల్లో మేరీ టేక్ యువర్ సీట్.'

'షైలీ, కుశలమా?'.

'ప్రమాదవిషయ మేదియు లేదు. ఈశ్వరుని లీలలనంతములు. నా జీవనమందొక భయంకర పరివర్తనము రానున్నది.'

'రానున్నదా? వచ్చినదా?'

'రానున్నది.'

'అదేదియో నా కెరింగింపవా?'

'తప్పక చెప్పెదను.'

షైలీ మేరీమృదుహస్తములందు మనోహరుని లేఖ నుంచెను.

'నీ కాబోవు భర్తయా?'

'అవును.'

'అయినచో నీపైనుండి విపత్తు తొలగిపోయినది సుమా?'

'ఎట్లు.'

'ఒకవేళ వివాహమైయుండినచో నీ జీవిత మంధకారము గదా?'

'వివాహమేల, మేరీ; ప్రణయతారలో మా ఆత్మలు కలిసిపోయినవి. అవి యిపుడు విడిపోవుట అసాధ్యము.'

'కాని, షైలీ, సమయానుకూలముగా బంధము త్రెంపవలసి వచ్చుచుండును. అయనే స్వయముగా త్రెంపుకొన్నాడు గదా.'

'మేరీ, భారతదేశపు స్త్రీలకును, యూరపియన్ కన్యలకును తారతమ్య మిదియే సుమా. మేము మా ప్రియులను స్వచ్ఛమైన ప్రేమలో నోలలాడింతుము. మీ ప్రేమ స్వచ్ఛమైనది కాదు. నీ విట్టి స్థితియందున్నచో నేమి చేయుదువు!'

'మరియొకని వివాహమాడుదును.'

'వివాహమైన తరువాత జరిగిన?'

'భర్తను వీడుదును.'

'సంభవమా'

'సంభవము కాకేమి?'

షైలీ పక్కున నవ్వెను. 'మీ ప్రేమ అభినయము మాత్రమే. మీ సంఘమందు స్వార్థపరత్వ మెక్కుడు. మీ హృదయము కేవలము సుఖైశ్వర్యభోగముల నాశించునది మాత్రమే. భారతదేశ మెట్టి దుర్గతి యందున్నను స్వార్థత్యాగమునకు వెనుదీయదు సుమా. భారతనారీమణులే ప్రేమయన నేమో యెరుగుదురు. అభినయముమాత్ర మెరుగుదురు మీ యురోపియను సుందరాంగులు. మృతుడైన పతివెంట చిచ్చునంబడి మృతిజెందుటకుగూడ మా భారతనారీమణులు వెనుదీయరు.'

మేరీ లజ్జితరాలై 'నాహృదయము కంపించుచున్నది. అట్లైన ఆ గుడ్డిమగనినే వివాహమాడుదువా?'

'నిస్సందేహముగా'

మేరీ నేత్రములు ఆశ్చర్యముచే ప్రకాశవంతములయ్యెను. 'మేరీ, అదే మట్లు చూచుచుంటివి! అయనను నేన యంధుని జేసినది. నన్ను ప్రేమ అంధురాలిగ జేయును. మేమిద్దఱము గ్రుడ్డివారమే కదా!'

'పిచ్చిదానవైపోతివా? షైలీ. నీ వాయంధునే పెండ్లాడుదువన్న మాట. నీ కేమి సుఖము లభించును.?'

'సుఖమనెడి వస్తు వెట్టిది?. దానిని లోకు లెఱుగనే యెరుగరు.'

'తెలిసి నూతిలో దూకుట పిచ్చికాదా?'

'పిచ్చితనము స్వచ్ఛప్రేమకు సోపానము సుమీ'

'నీ నిశ్చయము స్థిరమా'

'కాకుండ నుండు టెట్లు?'

'మంచిది. నా దొకమాట కుత్తరమిమ్ము'

'ఏమది?'

'మనోహరునందువలెనే నీయం దేదేని దోషమున్న యెడల యాతఁడుకూడ నీయం దిట్టిప్రేమ జూపునా?'

'ఇంతకన్న యధికముగ జూపును. అతఁడు కేవలము అంధుఁడు. నేను ఒకవేళ మరణించినచో

847

అతి దెన్నడూ ద్వితీయవివాహము జేసికొనడు!'

'ఆశ్చర్యము'

'నేను భారతదేశపు సామాన్యస్త్రీనే సుమా. మా భారతనారీమణుల చరిత్రలు చదివినచో నీ వెంత యాశ్చర్యపడుదువో గదా.'

లైలీ తాను తన ప్రియునకు వ్రాసిన లేఖ జూపెను. అందిట్లున్నది:

'హృదయసామ్రాట్, మనోహరా, మీరు కరుణతో వ్రాసిన లేఖ నందికొంటిని. ఈ దుఃఖసమాచారము విని మిమ్ముల నోదార్చుట కెందఱో మిత్రులు వచ్చియుందురు. నా ప్రాణనాథుఁడు ధైర్యావతారమనియు, శాంతనిధియనియు గర్వపడుచున్నాను. శోకావేశముచే నాపై కొంత యత్యాచారము సలిపినారు. ఏల? నేను మిమ్ముల విడుతుననియా? మీరు పండితులచే యగ్నిసాక్షిగా జరుపబడిన వివాహమునే వివాహముగా తలంచుచున్నారా? మన నిజవివాహము 10 సంవత్సరముల క్రిందట మంచుకొండపైనే జరిగిపోయినది. ఏశక్తియు మన వివాహబంధముల త్రెంపజాలదు సుమా.

మీ ప్రియురాలు,

లైలీ'

లేఖ సాంతముగ చదివి వినిపించినది. మేరీ ఆశ్చర్యములో మునిగిపోయి లైలీవైపు చూచుచుండెను. ఆమె ఆకృతి గంభీరముగనుండెను. నిశ్శబ్దముగా వెడలిపోయినది.

చదువు పూర్తియయినది. లైలీ బొంబాయి స్టేషనులో దిగినది. ఆమెకై యెవ్వరును రాలేదు. ఆమె తలిదండ్రులు మనోహరు నామె వివాహమాడుచో వారికిని ఆమెకును ఏవిధమైన సంబంధము ఉండదని యిదివరకే యామెకు లేఖ వ్రాసిరి. లైలీ లండనునందున్నప్పుడే మనోహరుని జాబింకొకటి చేరెను. అందిట్లున్నది. 'అంధుఁడనగుటచే జాబు వ్రాయ నసమర్థుఁడను.' లైలీ హృదయము తీవ్రవేదన నొందసాగెను. ఎన్నెన్నో యాశలతో యామె స్వదేశమునకు తిరిగివచ్చినది. ఇంతలో ఎవరో గట్టిగా 'మీరేనా లైలీగా' రని కేక వేసిరి. అవునని చెప్పగానే యా యపరిచితవ్యక్తి జాబొకటి చేతి కిచ్చి మాయమయ్యెను. అది మనోహరుని జాబు. అందిట్లున్నది.

'నీ తలిదండ్రులు నాయందు కోపముతో నున్నారు..............హోటలులో స్వాగతమిచ్చుటకై వేచియుందును. నాయందు ప్రేమయున్న నొక్కసారి కలిసికొమ్ము!'

లైలీ మోటారునెక్కి చరచర హోటలువైపు పోయెను. ఆమె హృదయ మానందము పట్టజాలకుండెను. మిత్రులతో మనోహరుఁడు స్వాగతమిచ్చుటకై గుమ్మముకడ నిల్చుండెను.

చూడగనే లైలీ మోము వికసించెను. మనోహరుఁడేరి సహాయము లేకుండగనే ముందునకు నడిచి వచ్చెను. సాయంత్ర మారుగంటలైనది, హోటలు భోజనము చేసి యెవరిండ్లకు వారుపోయిరి. లైలీ మనోహరులు రెండు కుర్చీలపై కూర్చుండిరి. అది యేకాంతస్థలము.

'లైలీ!'

'నాదొక శంక తీర్చెదవా?'

'అవశ్యము'

'నీవు పోర్తిగా యంధుఁడవు కాలేదని నా నమ్మకము.'

'లైలీ అవును. నా సుఖైశ్వర్యసంసారములు నీయందు లీనమై కేంద్రీభూతమైయున్నవి. నీవు నాకు బాగుగా కనుపించుచున్నావు.'

'అయినచో నన్నేల మోసపుచ్చితిః?'

'నీ ప్రేమలోతు తెలిసికొనుటకు'

'అయినచో నేను నీ ప్రేమపరీక్షలో గెలుపొందినటులేనా?'

'నిస్సందేహముగా'

* * *

నేను దంపతులు సంతసమున వారికి వివాహము గావించిరి.

నారీమణులు తమ ప్రియమనోహరుల ప్రేమపరీక్షలందు లైలీవలెనే గెలుపొందుదురుగాక.

(ఆ 848 దము)